వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 171 శుక్రవారం | 05 జనవరి 2024 | పేజీలు : 08 | వెల రూ. 5



## కలెక్టర్‌కు ఛాంబర్ సావనీర్ అందజేత

వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ వజ్రోత్సవ వేడుకల సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ గడ్డం కేశవమూర్తి సంపాదకత్వంలో వెలువరించిన సావనీర్‌ను శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యకు అందజేసారు. ఈ సందర్భంగా కేశవమూర్తిని కలెక్టర్ అభినందించారు.

-వరంగల్ వాయిస్, వరంగల్

# చంపుతున్న చైనా మాంజా?



- విచ్చలవిడిగా విక్రయాలు
- కొనుగోలుకు మొగ్గు చూపుతున్న యువత
- వినోదం మాటున పొంచి ఉన్న ప్రాణ హాని
- పట్టించుకోని అధికారులు
- పతంగులు ఎగరేసే సమయంలో జాగ్రత్తలు తప్పనిసరి



సంక్రాంతి అంటేనే పతంగుల పండుగ. పగటి పూటే తారలు దిగివచ్చినట్లుగా.. నింగికి నిచ్చెన వేసినట్టుగా ఎగిరే రంగురంగుల పతంగులు కనువిందు చేస్తాయి. చిన్నా, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ పతంగులు ఎగురవేస్తూ ఆనందంగా గడుపుతారు. ప్రతిసారిలాగే.. ఈ ఏడాది కూడా విభిన్న రకాల పతంగులు దర్శనమిస్తున్నాయి. పండుగ ముందు పతంగుల దుకాణాలు కొనుగోలుదారులతో సందడిగా మారాయి. అయితే పతంగుల మాటున ప్రమాదకరమైన చైనా మాంజా కూడా విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. పక్షుల ప్రాణాలు తీయడంతోపాటు ఏమరుపాటుగా ఉంటే ప్రజల ప్రాణాలను సైతం హరిస్తున్న చైనా మాంజాను ప్రభుత్వం నిషేధించినా స్థానికంగా విక్రయాలు మాత్రం రోజు రోజుకూ పెరుగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా ఈ మాంజా కొనుగోలుకు యువత ఎక్కువగా ఆసక్తి చూపుతోంది. అయితే చైనా మాంజా విక్రయాలపై అధికారులు చూసీ చూడనట్లుగా కాకుండా కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. - వరంగల్ వాయిస్, వరంగల్

వివరాలు 2లో..

## రోకలి బండతో తల్లి హత్య

అడ్డు వచ్చిన మహిళపై దాడి

పోలీసుల అదుపులో నిందితుడు



2లో..



8లో

## సంక్షేమమే ప్రథమ లక్ష్యం

పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

## ఏసీబీకి చిక్కిన అసిస్టెంట్ రిజిస్ట్రార్

రూ.50 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన కిష్టయ్య

కేయూలో కలకలం



8 లో..





8లో

## తెరపైకి ‘షాన్’

హీరో బూస కుమార్ యాదవ్ గురిజాల వాసి

గ్రామస్తులకు, స్నేహితులు, బంధువులు తిలకించాలంటూ పిలుపు

# చంపుతున్న.. చైనా మాంజా!



**విచ్చలవిడిగా విక్రయాలు**

**కొనుగోలుకు మొగ్గు చూపుతున్న యువత**

**వినోదం మాటున పొంచి ఉన్న ప్రాణ హాని**

**పట్టించుకోని అధికారులు**

**పతంగులు ఎగరేసే సమయంలో జాగ్రత్తలు తప్పనిసరి**


**వరంగల్ వాయిస్, వరంగల్ :** సంక్రాంతి వచ్చిందంటే చిన్నా, పెద్దా తేడా లేకుండా కైట్స్ ఎగరవేస్తారు. ఆహ్లాదాన్ని పంచి, సంతోషాన్ని నింపాల్సిన ఈ పతంగులు.. విషాదాన్ని నింపుతున్నాయి. కైట్స్ ఎగరేసేందుకు వినియోగిస్తున్న చైనా మాంజాతో ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోంది. సన్నటి తీగలాంటి ఈ మాంజా కాటుకు మనుషులే కాదు పశుపక్ష్యాదుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. చైనా మాంజాపై నిషేధం ఉన్నా.. మార్కెట్‌లో యథేచ్ఛగా దీనిని విక్రయిస్తున్నారు.



## పతంగులే ఆకర్షణ..

సంక్రాంతి పండుగకు పతంగులు ప్రత్యేక ఆకర్షణ. చిన్నా, పెద్దా తేడా లేకుండా అన్ని వయసుల వారు రకరకాల కైట్స్ ఎగరవేస్తూ సందడి చేస్తుంటారు. సంతోషంగా జరుపుకునే పండుగలు.. ఆనందాన్ని రెట్టింపు చేయాలి కానీ, విషాదాన్ని నింపొద్దు. అయితే, ఈ పండుగ సమయంలో పిల్లలు, యువత పోటీ పడి మరి పతంగులు ఎగురేస్తుంటారు. ఈ క్రమంలో ఒకరి కంటే ఒకరు ఎదుటి వారి పతంగిని తెంచేందుకు ఉత్సాహం చూపిస్తుంటారు. ఇందు కోసం విష రసాయనాలతో తయారు చేసిన చైనా మాంజాను వాడుతున్నారు. సన్నగా.. తీగలాగా షార్ప్ గా ఉండే దీనితో ఏ మాత్రం ఏమరపాటుగా ఉన్నా.. చేతులు కూడా తెగిపోయే ప్రమాదం ఉంది.





## ఎలా తయారు చేస్తారంటే..

చైనా మాంజాను నైలాన్‌తో తయారు చేస్తారు. గాజు పొడి పూసిన నైలాన్, సింథటిక్ దారాలను మాంజా తయారీలో వాడుతారు. కైంచీ (వేరే పతంగ్ దారానికి మెలిక వేసి తెంపటం) వేసిన సమయంలో చైనా మాంజా పతంగ్ తెగకుండా ఉండడంతో పాటు ఎదుటివారి పతంగిని తెంపుతుండడంతో యువత ఎక్కువగా ఈ రకం మాంజానే వినియోగిస్తున్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం..

పతంగుల నుంచి తెగిపోయిన మాంజా దారం చెట్టు కొమ్మలు, కరెంట్ తీగలు, స్తంభాలు, భవనాలపై ఇలా ఎక్కడ పడితే అక్కడ చిక్కుకుంటుంది. గాలికి ఎగిరొచ్చి రోడ్లపై నుంచి అడ్డంగా వెళుంది. ఇది వాహనదారులకు కనిపించదు. ఈ క్రమంలో వారికి తగిలి ప్రాణాంతకంగా మారుతోంది. తేరుకునే లోపే మెడకు చిక్కుకొని ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. ఈ మాంజా పశు పక్ష్యాదుల ప్రాణాలను సైతం తీస్తుంది. అందుకే, చైనా మాంజా వాడొద్దని, ఎదుటివారి కుటుంబాల్లో విషాదాలు నింపొద్దని పక్షి ప్రేమికులు విజ్ఞప్తి చేస్తున్నారు. నూలుతో తయారు చేసిన దారం వాడితే ఎలాంటి ప్రమాదాలు జరగవని చెబుతున్నారు. పిల్లలతో పాటు పెద్దవాళ్లు పతంగులు ఎగురేసేందుకు ఆసక్తి చూపుతుంటారు. పతంగుల మోజులో పడి బిల్డింగులు, డాబాల పైనుంచి కింద పడే ప్రమాదం ఉంది. ముందూ వెనుక చూసుకోకుండా భవనాలపై పతంగులు ఎగరేస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అలా ప్రమాదానికి గురై మరణించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి.

## గుట్టుచప్పుడు కాకుండా విక్రయాలు..

చైనా మంజా చాలా ప్రమాదకరమైందని, దాన్ని ఉపయోగించకూడదని ప్రభుత్వం పేర్కొంటుంది. చైనా మాంజా విక్రయించిన వారిపై కేసులు నమోదు చేయాలని కోరుతోంది. అయిన్పటికీ అక్కడక్కడ కొందరు వ్యాపారులు చైనా మాంజాను విక్రయిస్తూ పెద్ద మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నారు. కాగా, ఈ పతంగుల కోసం స్థానికంగా తయారు చేసిన దారాన్ని మాత్రమే విక్రయిస్తున్నామని మరికొందరు వ్యాపారులు చెబుతున్నారు. అది కూడా ఆధార్‌కార్డు జిరాక్స్ ఇచ్చిన వారికే మాత్రమే మాంజా విక్రస్తున్నామని చెబుతున్నారు. పిల్లలు, యువత చైనా మాంజా కొనుగోలు చేయవద్దని, ప్రమాదాలకు కారణం కావొద్దని ప్రభుత్వం సూచిస్తోంది.

## జాగ్రత్తలు పాటిస్తేనే మేలు..

చిన్నారులు, యువత పతంగులను ఎగురవేసే సమయాల్లో పలు జాగ్రత్తలను పాటిస్తే పండుగను సంతోషంగా జరుపుకోవచ్చంటూ పోలీసులు సూచిస్తున్నారు. మైదాన ప్రాంతాల్లో మాత్రమే పతంగులను ఎగురవేయాలని, విద్యుత్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఉండే చోట పతంగులను ఎగురవేసే సమయాల్లో జాగ్రత్తలు పాటించాలని, పెద్ద పెద్ద భవనాలు, కొండ ప్రాంతాల్లో పతంగులను ఎగురవేయకపోవడమే శ్రేయస్కరం అంటున్నారు. అత్యంత ప్రమాదకరమైన చైనా మాంజాను ఉపయోగించి పతంగులను ఎగురవేయరాదని, పతంగులు ఎగురవేసే సమయంలో చిన్నారులను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని హెచ్చరిస్తున్నారు.

# రోకలి బండతో తల్లి హత్య

**అడ్డు వచ్చిన మహిళపై దాడి**

**పోలీసుల అదుపులో నిందితుడు**

**వరంగల్ వాయిస్, రేగొండ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరి గ్రామంలో గురువారం అర్ధరాత్రి దారుణం జరిగింది. కొడుకు చేతిలో కన్నతల్లి హతమైంది. అడ్డు వచ్చిన మహిళపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడింది. కొన ఊపిరితో ఉన్న ఆమెను హుటా హుటిన ఆసుపత్రికి తరలించారు. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రేగొండ మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన కంచరకుంట్ల రాజిరెడ్డి గత కొంత కాలంగా మతిస్థిమితం కోల్పోయి వ్యవహరిస్తున్నారు. గురువారం రాత్రి సుమారు 2 గంటల ప్రాంతంలో ఏమి జరిగిందో కాని తన తల్లి కంచరకుంట్ల హైమావతి(58)ని రోకలి బండతో అతికిరాతకంగా కొట్టి చంపాడు. గోడువను చూసి బయటికి వచ్చిన ఇంటి పక్కన ఉన్న ఊకంటి లలిత అడ్డుకునేందుకు ప్రయత్నించగా ఆమెపై కూడా దాడి చేశారు. దీంతో తలపై తీవ్ర గాయాలు కావడంతో ఆమె చావు బతుకుల మధ్య ఉంది. చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. తల్లిని హత్య చేసి ఇంటి పక్క వారిపై దాడి చేసి పారిపోతుండగా గోరుకొత్తపల్లి మండలం చిన్నకోడపాక గ్రామంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న రాజిరెడ్డిని స్థానికులు దొంగగా భావించి అదుపులోకి తీసుకొని తాళ్లతో కట్టేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





# ఐనవోలు జాతరకు అన్ని ఏర్పాట్లు

**కార్యనిర్వాహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు**



**వరంగల్ వాయిస్, ఐనవోలు :** సంక్రాంతి పర్వదినం నిర్వహించనున్న ఐనవోలు శ్రీ మల్లి కార్జున స్వామి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కార్యనిర్వహాణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ ఈ నెల 13, 14, 15 తేదీల్లో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. 15న బండ్లు తిరిగే కార్యక్రమం ఉంటుందన్నారు. 16న చుట్టుపక్కల జనాలంతా విచ్చేసి స్వామి వారిని దర్శించుకోవడం అనావవాయితీగా జరుగుతోందన్నారు. 17న సంప్రక్షణ ఉంటుదని వివరించారు. మార్చిలో శివరాత్రి పర్వదినం సందర్భంగా మహా పెద్ద పట్నం ఉంటుందని, చివరి ఆదివారం మల్లన్న కళ్యాణంతో జాతర ఉత్సవాలు ముగుస్తాయన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకల సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. అంతే కాకుండా గత సంవత్సరం కంటే మెరుగ్గా శానిటేషన్, తాగునీటి వసతి, ఆరోగ్య శిభిరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదే మాదిరిగా భక్తులకు ఆర్టీసీ నిరంతరం సేవలు అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. సాధారణ భక్తులకు, వృద్ధులకు, వీఐపీలకు ప్రత్యేక క్యూలైన్ లను ఏర్పాటు చేశామన్నారు. పోలీసులు తమవంతు సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. అందరూ జాతరను విజయవంతం చేయాలని కోరారు.

## మంత్రి సీతక్కను కలిసిన జర్నలిస్టులు



**వరంగల్ వాయిస్, ములుగు :** పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను శుక్రవారం ములుగు క్యాంపు కార్యాలయంలో ములుగు, వెంకటాపూర్ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా జర్నలిస్టులు సీతక్కకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. అందుకు స్పందించిన మంత్రి సీతక్క మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తానని అన్నారు. జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించేందుకు కృషి చేస్తానని జర్నలిస్టులకు సీతక్క హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఎండీ షఫీ అహ్మద్, బేతి సతీష్ యాదవ్, పిట్టల మధు, దూడబోయిన రాకేష్, గుర్రం శ్రీధర్, సుంకరి సంపత్, భూక్య సునీల్, ఒద్దుల మురళి, సృజన్, సుమన్ వెంకన్న, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ

**వరంగల్ వాయిస్, తొర్రూరు:** డివిజన్ కేంద్రంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం మహబూబాబాద్ జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అంబరీశ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ ప్రాథమిక కేంద్రంలో ప్రతి రోజు రోగుల సేవలు, వివరాలు, మందుల వినియోగం, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, రోజు వారీ హాజరు వివరాలు, సమయపాలన, తదితర విషయాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు, కార్యక్రమంలో డాక్టర్ మురళీధర్, మిరాజ్, జ్వలిత, ప్రియాంక, నందన, నర్సింగ్ ఆఫీసర్ సిబ్బంది, సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.

## మత సామరస్యాన్ని చాటుకున్న ముస్లిం యువకులు



**వరంగల్ వాయిస్, మల్హర్ :** మల్హార్ మండల కేంద్రమైన తాడిచర్లలో ముస్లిం యువకులు మతసామరస్యానికి ప్రతీకగా నిలిచారు. తాడిచెర్ల గ్రామానికి చెందిన షేక్ సలీం, సాదిక్, నిషాన్ పాష అనే ముస్లిం యువకులు శుక్రవారం తాడిచెర్లలో అయ్యప్పమాల ధరించిన సుమారు నలభై మంది మాలదారులకు వారి ఇంటి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మతాలు వేరైన మనుషులంతా సమానమేనని అయ్యప్ప స్వాములు అన్నదాన కార్యక్రమం నిర్వహించి మత సామరస్యాన్ని చాటుకున్న ముస్లిం యువకులను పలువురు గ్రామస్తులు, ప్రజలు అభినందించారు.

## శ్రీరామ అక్షింతల వితరణ



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** శ్రీరామచంద్రుడి పవిత్ర అక్షింతల వితరణ కార్యక్రమంలో నగరంలోని ఎస్ ఆర్ ఆర్ తోటలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 10.35 గంటలకు ప్రారంభమైన వితరణ కార్యక్రమం సాయంత్రం వరకు సాగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ-రవి, సభ్యులు తాటిపాముల భిక్షపతి, ఊరుగొండ శంకర్, ఊరుగొండ సతీష్, పత్తిపాక రాజేందర్, పోరండ్ల ఓం ప్రకాష్, బండారి పూర్ణచందర్, ఊరుగొండ శ్రీనివాస్, కొండ సూరి, మీరిపెల్లి వినయ్, గౌడ సందీప్, బలబద్ర మురళి, రాజబోయిన వీరయ్య, కోదాటి సురేష్, కోదాటి రామ్ మోహన్, దేవునూరి రవీందర్, కోడం నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీల అమలే ప్రధాన లక్ష్యం

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి




**వరంగల్ వాయిస్, పరకాల :** ప్రజలే పాలకులని, ప్రజల నిర్ణయమే తుది నిర్ణయమని, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకే ప్రజా పాలన కార్యక్రమని, ఇది ప్రజా ప్రభుత్వమని, దొరల ప్రభుత్వం కాదని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. సంగెం మండలంలోని కాట్రపల్లి, చింతలపల్లి గ్రామాలలో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయా గ్రామాలలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ లను ఎమ్మెల్యే సందర్శించి లబ్ధిదారులకు దరఖాస్తులు అందజేస్తున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుదారుల వద్దకు స్వయంగా వెళ్లి ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యేగా గెలిచి మొదటి సారిగా గ్రామాలకు వచ్చిన రేవూరి ప్రకాశ్ రెడ్డిని ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి ప్రజా పుష్ప గుచ్చాలు అందించి శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని సాహసం కాంగ్రెస్ పార్టీ చేసిందన్నారు. ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీల పై సంతకం చేసి హామీతో ప్రజల ముందుకు వచ్చి ఓట్లు అడిగామని, మాపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వాదంతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆరు గ్యారెంటీల అమలే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమని మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, చేయూత పథకాలతో పాటు రేషన్ కార్డులు ఇతర అవసరాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని, ఎవరూ ఎటువంటి అపోహలకు గురి కావద్దన్నారు. రూ.16కోట్ల మిగులు బడ్జెట్ తో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం గత పాలకుల అసమర్థ పాలన వల్ల నేడు 7లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మారిందందని అన్నారు.

## ప్రజాపాలనలో దరఖాస్తుల స్వీకరణ



**వరంగల్ వాయిస్, కాజీపేట :** పట్టణంలోని 62వ డివిజన్ రెహ్మత్ నగర్ బీఎల్ఎం చర్చ్ లో స్థానిక 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం ద్వారా ప్రజలకు అందిస్తున్న ఆరు గ్యారెంటీ స్కీములు దరఖాస్తుల స్వీకరణకు శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి పేదవాడికి సంక్షేమం అందాలని, ప్రతి అర్హుడికి ప్రభుత్వ సేవలు చేరాలని, రహమత్ నగర్ ప్రజలు సోమిడి కమిటీ హాల్ వద్దకు రావడానికి ఇబ్బంది పడుతుండడంతో వారికి ఇబ్బంది కలగకుండా రెహ్మత్ నగర్ లో ఏర్పాటుచేసి ప్రజా క్షేత్రంలోకి ప్రజాపాలన ద్వారా అప్లికేషన్ ఫామ్ లను జక్కుల రవీందర్ యాదవ్ స్వీకరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా అభయహస్తం గ్యారెంటీలకు శ్రీకారం చుట్టిందనీ, ఆరు గ్యారెంటీ స్కీములు మహాలక్ష్మి, రైతుభరోసా, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు, చేయూత పథకాల కోసం అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వం వద్దకు ప్రజలు కాదు, ప్రజల వద్దకే ప్రభుత్వం ఇదే ప్రజా పాలన ఉద్దేశమన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిందంటే చేస్తుందనీ, చేసేదే చెప్తుందనీ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వహాబ్, అభిలాష్, ప్రశాంత్, రేవంత్, చిన్న, ఆసిఫ్, విజయ్ రాజ్, జవాన్ సుశీల్, రాజేష్, అభిలాష్ టీం సభ్యులు, ఆర్పీలు, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది, 62వ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## గట్టమ్మను దర్శించుకున్న ఎస్పీ శబరీష్



**వరంగల్ వాయిస్, ములుగు :** గట్టమ్మ దేవతను నూతనంగా ములుగుకు వచ్చిన ఎస్పీ శబరీష్ శుక్రవారం దర్శించుకున్నారు. ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ ఆధ్వర్యంలో ములుగు గట్టమ్మ వద్ద ఆదివాసి నాయక పోడ్ గట్టమ్మ పూజారుల ఆధ్వర్యంలో నూతనంగా విచ్చేసిన ములుగు జిల్లా ఎస్పీ డా.శబరీష్ కు ఆదివాసి నాయకపోడ్ గట్టమ్మ పూజారుల ఆచార సంస్కృతి సంప్రదాయాల ప్రకారం పూజలు నిర్వహించి అనంతరం మర్యాదపూర్వకంగా గట్టమ్మ ప్రధాన పూజారులైన కొత్త సదయ్య, ఆకుల మొగిలి, కొత్త సురేందర్, అరిగెల సమ్మయ్య శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం ఆదివాసీ నాయకపోడ్ ములుగు జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతిపెద్ద మహా జాతర అయిన శ్రీ మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్లే ప్రతి భక్తుడు ములుగు గట్టమ్మను దర్శించుకున్న తర్వాత మేడారం వెళ్లడం జరుగుతుందన్నారు. అలాగే మేడారం జాతర సమయంలో ఘటన వద్ద పోలీసు యంత్రాంగం చాలా ప్రతిష్ఠాత్మకంగా పనిచేస్తుందని ఎస్పీకి స్థానికి పోలీసులు వివరించారు. గట్టమ్మ పూజారులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనపై అపోహలు సృష్టిస్తే ఊరుకోం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ స్కీములను అమలు చేసేందుకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామాలలో దరఖాస్తులు తీసుకునేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలనపై బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు అపోహలు సృష్టిస్తే ఊరుకోమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ హెచ్చరించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు మెరుగు మల్లేశం గౌడ్ లతో కలిసి మాట్లాడుతూ గ్రామాలలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రజా పాలనలో ఆరు గ్యారెంటీ లపై అవగాహన లేని మండల ప్రజా ప్రతినిధులు మాట్లాడుతున్న తీరుపై సొంత బిఆర్ఎస్ పార్టీ వారే బాహాటంగా విమర్శిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు పరస్తామని ఇచ్చిన హామీలలో ఇప్పటికే రెండు నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదేనని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. మంత్రి హోదాలో ఉన్న మీ నాయకుని పాలకుర్తి ప్రజలు మట్టి కరిపించి, తిరస్కరించి ఇంటికి పంపిన బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధుల్లో మార్పు రావటం లేదని విమర్శించారు. అహంకారంతో ప్రభుత్వంపై బురద చల్లడం సరైంది కాదన్నారు. గత 10ఏళ్లలో ఇచ్చిన ఒక్క హామీ నేరవేర్చని మీరు దయ్యాలు వేదాలు వల్లించినట్టు ప్రజా ప్రభుత్వంపై అనుమానాలు ఉన్నాయనడం సిగ్గుచేటన్నారు. స్థానిక జడ్పీటీసీ, ఎంపీపీలు తాకతకు మించి మాట్లాడడం మంచిది కాదని హెచ్చరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మీ నాయకుడిని చిత్తుచిత్తుగా ఓడించిన ఇంకా అవాకులు చెవాకులు పలుకుతున్న మీకు రాబోయే ఎన్నికల్లో మీ పరిస్థితి ఏంటో ఆలోచించాలన్నారు. ఒకటి నుంచి రెండు ఎకరాలకు రైతుబంధు ఈరోజు నుంచి పడుతున్నాయని, రెండు, మూడు రోజుల్లో అందరికీ పడతాయని, కళ్లు తెరిచి చూసి మీ పద్ధతిని పద్ధతులను మార్చుకోవాలని ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వంపై విమర్శలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కాందాడి అచ్చిరెడ్డి, నకరికంటి కొమరయ్య, అలువాల సోమయ్య, ధర్మారపు మహేందర్, వేల్పుల రామచందర్, ధర్మారపు రామచంద్రయ్య పాల్గొన్నారు.

# గెలుపునకు పొంగిపోను.. ఓటమికి కుంగిపోను

## మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గెలుపునకు పొంగిపోనని, ఓటమికి కుంగిపోను అని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం, పశ్చిమ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్నా ప్రజల మధ్యనే ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల మధ్యే ఉంటానని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమానికి నిరంతరం పాటుపడతానని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి గెలుపోటములు కొత్త కాదని, పార్టీ శ్రేణులకు, ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటానని చెప్పారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, పార్టీ బలోపేతానికి పార్టీ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా కృషి చేస్తానని పేర్కొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలకు సమాయత్తమవుదామని, ఎంపీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జనం నుంచి వచ్చిన నాయకుడిని జనంలో ఉంటా.. కష్టసుఖాల్లో పలుపంచుకుంటా.. జనం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ హామీలు అమలు చేయలేకనే కుంటి సాకులు చెబుతుందని ఎద్దేవా చేశారు. ఇకపై ప్రతిపక్షం లో ఉండి ప్రజల తరపున కొట్లాడుతామని పేర్కొన్నారు. వేల కోట్ల నిధులతో పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి చేశానని, మరికొన్ని అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. రాజకీయ కక్షపూరిత చర్యలకు పాల్పడొద్దని, అభివృద్ధికి ఆటంకం కలిగించద్దని హితవు పలికారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, ఉద్యమ నేత కేసీఆర్, యువ నేత, పార్టీ



కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ నాయకత్వంలో పార్టీ బలంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు. హామీలు నెరవేర్చకుంటే ప్రజల తరపున కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చెస్తామని తెలిపారు. పేద ప్రజల తరపున పోరాడే ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీనని చెప్పుకొచ్చారు. దాదాపు 600 సంక్షేమ పథకాలను అమలు చేసిన నేత కేసీఆర్ అని కొనియాడారు. లక్షలాది కుటుంబాలకు అండగా నిలిచామని, కేవలం 1.8 శాతం తేడాతో ఓడిపోయామని చెప్పారు. ఓడినా ప్రజల కోసం పోరాడుతామని స్పష్టం చేశారు. ఉద్యమం, పోరాటం బీఆర్ఎస్ కు కొత్త కాదని, రానున్న అన్ని ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. కుడా మాజీ చైర్మన్లు సుందర్ రాజు యాదవ్, మర్రి యాదవ రెడ్డి, పశ్చిమనియోజకవర్గ కోఆర్డినేటర్ జనార్దన్‌గౌడ్, కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి




**వరంగల్ వాయిస్, తూర్పు కోట:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తూర్పు కోటలో కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ ఆధ్వర్యంలో గ్రామ సభ పోచమ్మ గుడి ఆవరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పుష్పలత, కార్పొరేటర్ సువర్ణ సురేష్ మాట్లాడుతూ అర్హులైన ప్రజలు ప్రజాపాలనను ఉపయోగించుకోవాలని కోరారు. అర్హులైన వారు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, చేయూత పథకాల కోసం ఈ దరఖాస్తులో టిక్ పెట్టి ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్ లు పెట్టి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రభుత్వం పంపిన ప్రతిజ్ఞ పత్రాన్ని చదివి ప్రజలకు వినిపించారు. ఈ కార్యక్రమంలో అధికారులు డీఈ రవికిరణ్, ఆర్వో శ్రీనివాస్, ఆర్ఐ గిరిబాబు, ఏఈ ముజామిలు, బిల్ కలెక్టర్స్ పున్నంచందర్, ప్రవీణ్, శ్రీనివాస్ లతో పాటు ఆర్పీలు, ఆశాలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### కాంగ్రెస్ సమావేశంలా మారిన ప్రజాపాలన..

ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మీటింగ్ లాగా మారుస్తున్నారని బీఆర్ఎస్ అర్బన్ నాయకుడు బోగి సురేష్ అన్నారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో కార్పొరేటర్, అధికారులను కాదని ఏ ప్రోటోకాల్ లేని కాంగ్రెస్ నాయకులు ఒకరి తరువాత ఒకరు ఉపన్యాసాలు చేస్తున్నారని విమర్శించారు. అధికారులను మాట్లాడించాలని అడిగిన నాపైన కాంగ్రెస్ నాయకులు నువ్వు ఎవరివి అడగడానికి మా ప్రభుత్వం మా ఇష్టం అంటూ గొడవకు దిగారని మండిపడ్డారు. పోలీసులు కూడా వారికి అనుకూలంగా వ్యవహరిస్తూ తనను అక్కడి నుంచి తోసి వేయడాన్ని సురేష్ తీవ్రంగా ఖండించారు. ఇలా దౌర్జన్యలకు పాల్పడితే ప్రజలే రాబోయే కాలంలో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ ఘటనపైన తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ కమిషనర్, కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఉద్యమకారులను గుర్తించిన కాంగ్రెస్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ ఉద్యమకారుడిగా 250గజాల స్థలం కోసం శుక్రవారం బోడ యుగంధర్, ఇమ్మడి రాజేందర్ దరఖాస్తు చేశారు. ఇది వచ్చేదా సచ్చేదా అని కొందరు మిత్రులు అంటున్నారని, ఉద్యమకారుల త్యాగాల పునాదులపై అధికారంలోకి వచ్చిన ఉద్యమ పార్టీ 10సంవత్సరాలు అధికారంలో ఉండి ఉద్యమకారులను గుర్తించలేకపోయింది. కనీసం గుర్తింపు కార్డు కూడా ఇవ్వలేకపోయింది. ఒక తుండు గుడ్డ కూడా కప్పిన పాపాన పోలేదు. ఉద్యమకారులను గుర్తిస్తామని ప్రస్తుత ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరిస్తుంది. వచ్చినా, రాకపోయినా.. ఇచ్చిన, ఇవ్వకపోయినా ఈ మర్యాద చాలునని వారు అన్నారు. ఉద్యమకారులను గుర్తిస్తున్నందుకు ఉద్యమకారులుగా సంతృప్తి చెందుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వారు ధన్యవాదాలు తెలియజేశారు.

# విద్యార్థులకు నోటు బుక్స్, ప్యాడ్‌ల పంపిణీ



**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలోని పరిసర ప్రాంతాలను పరిశీలించి సమస్యలు మీద అధికారులతో మాట్లాడి తదనంతరం పాఠశాలలోని పదవ తరగతి పరీక్ష రాసే విద్యార్థి, విద్యార్థినిలకు ఉచితంగా పరీక్ష ప్యాడ్ , పెన్నులను, కంపాస్ బాక్స్ లను వర్ధన్నపేట శాసనసభ్యుడె కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ పిల్లలందరూ బాగా చదివి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని, అలాగే ముఖ్యంగా అమ్మాయిలు రాష్ట్రంలో జిల్లాను మొదటి స్థానంలో ఉండేలా బాగా చదివి పేరు తీసుకు రావాలని విద్యార్థి, విద్యార్థినిలను ఎమ్మెల్యే కోరడం జరిగింది. తదనంతరం పాఠశాల ఆవరణలో ఉన్న జూనియర్ కళాశాలను సందర్శించి అక్కడ సౌకర్యాల గురించి యాజమాన్యాన్ని అడిగి విద్యార్థి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి, సీనియర్ నాయకులు మొహమ్మద్ చోటు, మాజీ జడ్పీటీసీ కమ్మనిగోని ప్రభాకర్, స్కూల్ ప్రిన్సిపల్, టీచర్లు, విద్యార్థులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో వ్యక్తి అరెస్ట్




**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మహిళపై హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు మామునూరు ఏసీపీ సతీష్ బాబు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో గురువారం ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ముంజాలకుంట తండా గ్రామపంచాయతీ పరిధిలోని జోగ్య తండాకు చెందిన మహిళ వ్యక్తిగత పనుల నిమిత్తం డిసెంబర్ 31 ఉదయం 10 గంటలకు పర్వతగిరి కి వచ్చి పనులు ముగించుకొని ఇంటికి తిరుగు ప్రయాణమైన క్రమంలో నల్లబెల్లి మండలంలోని మూడు చెక్కలపల్లికి చెందిన కణుకుల యాకోబ్ రెడ్డి అనే వ్యక్తి కర్రతో, ఇనుప జాకీలతో ఆమెపై విచక్షణారహితంగా దాడి చేస్తూ హత్య చేసేందుకు ప్రయత్నించగా గాయాలతో తప్పించుకున్న మహిళ ఇంటికి చేరుకుంది. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు యాకూబ్ రెడ్డి పై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీఐ శ్రీనివాస్, సిబ్బంది రాజు, రమణ, కృష్ణ, లింగమూర్తి, ప్రవీణ్, రాజులు పాల్గొన్నారు.

# మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



**వరంగల్ వాయిస్, హసన్‌పర్తి :** మండలంలోని ఎర్రగట్టు గుట్ట సమీపంలో రౌతు రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవాన్షిక మినరల్ వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం ఉదయం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని సూచించారు. ఎమ్మెల్యేకు భారత రాజ్యాంగం పుస్తకాన్ని రౌతు రమేష్ కుటుంబ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ నిర్వాహకులు రౌతు రమేష్, టీఎస్ఎన్పీడీసీఎల్ కంపెనీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం కార్యదర్శి, ఏడీఈ దానయ్య, 66వ డివిజన్ కార్పొరేటర్ శివకుమార్, ఎస్డీఎల్సీఈ డైరెక్టర్ ఎర్రగట్టు స్వామి, మాజీ ఎంపీటీసీ పావుశెట్టి శ్రీధర్, మాలమహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు మన్నె బాబురావు, అంబేద్కర్ సంఘం కార్యదర్శి రవిప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

## డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి




**వరంగల్ వాయిస్, కాటారం :** మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో యాంటీ డ్రగ్స్ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నుంచి అంబేద్కర్ కూడలి వరకు మత్తు పదార్థాలపై కలిగే నష్టాలపై వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. సెంటర్ లో మానవహారం చేసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలు తీసుకోవడం వలన విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి అమ్మినా, విక్రయించినా ,సేవించిన వారిపై పీడియాక్ట్ కేసులు నమోదు చేస్తామని, గంజాయి సమాచారం తెలిస్తే సమాచారం ఇవ్వాలని డీఎస్పీ పేర్కొన్నారు. కాటారం సీఐ రంజిత్ రావు, ఎస్ఐ అభినవ్ , పోలీస్ సిబ్బంది, విద్యార్థులు ఈ అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు.

# ముదిరాజుల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** తెలంగాణలోని ముదిరాజు మత్స్య కార్మికుల సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి, జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ అన్నారు. కరీంనగర్ జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు ప్రెస్ భవన్ లో శుక్రవారం పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులను గత తొమ్మిది సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీ ఓటు బ్యాంకు గానే గుర్తించిందన్నారు. ముదిరాజులను బీసీ–డీ నుంచి ఏ గ్రూపుకు మార్చే జీవో నెంబర్ 15 అమలు చేయకపోవడం, అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు ఇవ్వకపోవడం, నామినేట్ పోస్టులలో ప్రాధాన్యత కల్పించకుండా ముదిరాజుల ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీసిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ బీసీ సంక్షేమం కోసం పెద్దపీట వేస్తుందని, ముదిరాజులను బీసీ–డీ నుంచి ఏ గ్రూపుకు మార్చుదామని మేనిఫెస్టోలో ప్రకటించడం హర్షనీయమన్నారు. ఆ ప్రకటనకు అనుగుణంగానే తెలంగాణలోని ముదిరాజు సామాజిక వర్గం 70శాతం వరకు కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలిచిందన్నారు. అధికారంలోకి రాగానే కొత్త జిల్లాలలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అడహక్ కమిటీలను ఏర్పాటు చేయడం, తద్వారా రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ ఎన్నికల వైపు అడుగేయడం, ముదిరాజుల అభివృద్ధిపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ముదిరాజుల సంక్షేమానికి, మత్స్యకార సంఘాల సంఘాల అభివృద్ధికి రాష్ట్ర స్థాయిలో వర్క్ షాప్ నిర్వహిస్తామని బీసీ సంక్షేమ సంఘం మంత్రి పొన్నం ప్రభాకర్, అన్నారని తెలిపారు. ముదిరాజుల మనుగడ సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందనే విశ్వాసం కనబరుస్తున్నారన్నారు. రాబోయే కాలంలో సమస్యల సాధనకు సంఘాలన్నింటినీ ఏకతాటిపై తెచ్చి సమగ్ర అభివృద్ధిని సాధించేందుకు తగిన కార్యాచరణతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ సమావేశంలో బొమ్మరవేణి తిరుపతి ఎంపీటీసీ సభ్యులు, భాషవేణి శ్రీనివాస్, పూరం రాజేశం, నీర్ల సతీష్, అట్ల అనిల్, బుస్సా భీమన్న, నెల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు బియ్యం పంపిణీ



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండలంలోని పాత ముగ్దుంపురం గ్రామానికి చెందిన సుంకరి రమేష్, షేక్ మదర్ లు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ననుమాస వీరస్వామి, బండారి సత్యం, పోలపల్లి భిక్షపతి, మాజీ ఉపసర్పంచ్ ననుమాస కరుణాకర్, అల్వాల శ్రీనివాస్, శంకేషి రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలను పరామర్శించి రెండు కుటుంబానికి 100కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో షేక్ పాషా మాదాసి రాజేందర్, పఠాన్ బొంత హైదర్, షేక్ వలీ, యాకూబ్, నాగపురి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయంలో మత సామరస్యం



**వరంగల్ వాయిస్, కాటారం:** అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు అన్నదానం చేసి ఓ ముస్లీం సోదరుడు మత సామరస్యాన్ని చాటుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని శ్రీ ఆనంద ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప మాలదారణ స్వాముల సామూహిక భిక్షలు కొనసాగుతున్నాయి. మండలంలోని అంకుసాపూర్ గ్రామానికి చెందిన ఎండీ బారి పాషా అనే రేషన్ డీలర్, శుక్రవారం స్వాములకు భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఎన్నో రోజులుగా అయ్యప్పస్వాములకు అన్నదానం చేయాలని, ఆ కోరిక ఈరోజు నెరవేరిందని బారి పాషా సంతోషం వ్యక్తం చేశారు. మతాలు వేరైనా మనుషులంతా ఒకటేనని, అందరూ కలిసి మెలసి ఉండాలని తెలిపారు. అన్నదానం ఏర్పాటు చేసిన బారి పాషాను ఆలయ కమిటీ సభ్యులు, గురుస్వాములు శాలువాతో సన్మానించారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ మార్నింగ్ వాక్



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** మండలంలోని ముల్కనూరులో ఎంసీఆర్సీ నుంచి వాక్ చేస్తూ బస్టాండ్ వరకు వెళ్లి, బస్టాండ్ లోని ఓ టిఫిన్ సెంటర్ లో కార్యకర్తలు, నాయకులతో కలిసి అల్పాహారం చేసిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి, వొడితల ప్రణవ్ హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తో ముల్కనూరు గ్రామ సర్పంచ్ మాడుగుల ప్రెస్ కొంరయ్య, మాజీ సర్పంచ్ మంగ రాంచంద్రం, ఉసకొయిల ప్రకాష్, మాడుగుల చింటు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయాలి

## ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి



**వరంగల్ వాయిస్, ములుగు :** ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రజా పాలన దరఖాస్తులను కట్టుదిట్టంగా ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆన్ లైన్ లో ఎంట్రీ చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసే అంశంపై డేటా ఎంట్రీ ఆపరేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా పాలన కార్యక్రమం ద్వారా వచ్చిన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక పోర్టల్ రూపొందించిందని, మండలాల వారీగా వచ్చిన దరఖాస్తులను డేటా ఎంట్రీ ఆపరేటర్ లు ఆన్ లైన్ ప్రజా పాలన వెబ్ సైట్ లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజలు ప్రజా పాలన కార్యక్రమానికి వచ్చి తమ దరఖాస్తులు సమర్పించారని, అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు సదరు దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేయడం చాలా కీలకమని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే దిశగా డేటా ఎంట్రీ ఆపరేటర్లు దరఖాస్తుదారుల వివరాలను ఎలాంటి చిన్న పొరపాటు కూడా లేకుండా ఆన్ లైన్ లో భద్రపరచాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజాపాలన వెబ్ సైట్ లో డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు లాగిన్ అందిస్తామని, మండలాలలో అవసరమైన మేర కంప్యూటర్లు, వేగవంతమైన అంతర్జాలం మొదలగు ఏర్పాట్లు చేశామని, వెంటనే దరఖాస్తులు ఆన్ లైన్ లో నమోదు చేయడం ప్రారంభించి ప్రభుత్వం నిర్దేశించిన జనవరి 17గడువులోగా మన జిల్లాలో వచ్చిన ప్రజా పాలన దరఖాస్తులను పూర్తిస్థాయిలో ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసే సమయంలో దరఖాస్తుదారుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు నెంబర్, వారి కుటుంబ సభ్యుల వివరాలు, వారు దరఖాస్తు చేసుకున్న పథకాలకు సంబంధించిన వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా కట్టుదిట్టంగా నమోదు చేసి సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజా పాలన దరఖాస్తులు ఆన్ లైన్ లో నమోదు చేసే సమయంలో దరఖాస్తుదారుల వివరాలు అసంపూర్ణంగా ఉంటే వెంటనే సంబంధిత ఎంపీడీవో లేదా తహసీల్దార్ కు సమాచారం అందించాలని, దరఖాస్తుదారుల నుంచి అసంపూర్ణంగా ఉన్న సమాచారం సేకరించి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో దరఖాస్తులను తిరస్కరించడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా 93వేల దరఖాస్తులు వచ్చాయని కార్యక్రమం పూర్తి అయ్యేవరకు ఒక లక్ష 30 వేల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. డాటా ఎంట్రీ ఆపరేటర్స్ దరఖాస్తు దారుడి వివరాలను ఆన్ లైన్ లో ఎంటర్ చేసిన అనంతరం దరఖాస్తుదారుల ఫారాలను తిరిగి సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి, పంచాయతీ కార్యాలయంలో అప్పజెప్పాలని సూచించారు. దరఖాస్తు విషయంలో డాటా ఎంట్రీ ఆపరేటర్లు తప్పుగా నమోదు చేస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి వివిధ మండలాల నుంచి డాటా ఎంట్రీ ఆపరేటర్లు హాజరయ్యారు. వీరికి ఆన్ లైన్ విధానంలో వివరాలు ఏ విధంగా నమోదు చేయాలో ములుగు జిల్లా ఈ డిస్టిక్ మేనేజర్ దేవేందర్ పూర్తి వివరాలు వివరించారు. మండల ప్రత్యేక అధికారులు డీఆర్డీఓ పీడీ నాగ పద్మజ, జిల్లా వైద్య అధికారి అల్లేం అప్పయ్య, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, తహసిల్దార్ విజయభాస్కర్, వివిధ మండలాల డాటాఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# ఝాన్సీ రెడ్డిపై ఎర్రం రెడ్డి విమర్శలు చేస్తే ఊరుకోం

## మహిళ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి, సేవకురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎన్నారై నాయకులు ఎర్రం రెడ్డి తిరుపతిరెడ్డి విమర్శలు చేస్తే ఊరుకోమని బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష హెచ్చరించారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పించేందుకు పాలకుర్తి నియోజకవర్గంలోని గుర్తూరు శివారులో సొంత డబ్బుతో 74ఎకరాల భూమిలో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ అనాథశ్రమం నిర్మించేందుకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేనున్నారని తెలిపారు. పేదలకు సేవలు చేయడానికి భూములు సొంత డబ్బుతో భూములు కొనుగోలు చేస్తే వ్యవసాయ భూములు కొనబడదని మాట్లాడడం సిగ్గుచేటన్నారు. గత పది సంవత్సరాలలో ఎర్రబెల్లి దయాకర్ రావు మంత్రి హోదాలో ఉండి పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములు, పేదల భూములను కబ్జాలు చేసి వ్యాపారాలు చేస్తున్నాడని, మా నాయకురాలు పేద ప్రజలకు ఉపాధి కల్పించేందుకు భూములు కొనుగోలు చేసిందన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ కు శంకుస్థాపన చేయడానికి రేవంత్ రెడ్డిని రావొద్దని ఎర్రం రెడ్డి తిరుపతిరెడ్డి సోషల్ మీడియాలో మాట్లాడడం సిగ్గుచేటన్నారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి తన కోడలిని ఒంటి చేతితో పాలకుర్తిలో ఓటమి ఎరగని నేతపై గెలిపించిన ఘనత ఝాన్సీరెడ్డికి దక్కిందన్నారు. ఝాన్సీ రాజేందర్ రెడ్డిలపై విమర్శలు చేసే స్థాయి ఎర్రం రెడ్డికి లేదని, ఇలాంటి విమర్శలు చేస్తే పాలకుర్తి నియోజకవర్గంలో ఉన్న మహిళలు ఎర్రం రెడ్డికి చెప్పులతో సమాధానం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి, ఉపాధ్యక్షురాలు శీలం హర్షిత, పట్టణ అధ్యక్షురాలు పేర్ల రాములమ్మ, నాయకురాలు కందిమళ్ల అనిత, తాటికాయల రాణి, యశోద, పేర్ల మహేశ్వరి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల వివరాలు త్వరితగతిన అందించాలి

## కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** రోజువారీగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమ దరఖాస్తు వివరాలను త్వరితగతిన అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీలోని కలెక్టర్ సమావేశం మందిరంలో ప్రజాపాలన కార్యక్రమం అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అనంతరం జిల్లాలో రెండు లక్షల 26 వేల కుటుంబాలనుండి ఒక లక్ష 98 వేల దరఖాస్తులు స్వీకరించినట్టు అధికారులు కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం నిర్వహణ తీరును వేగవంతంగా చేపట్టి నివేదికలు కూడా అదే రీతిలో అందజేయాలన్నారు. దరఖాస్తులను ఆన్ లైన్ చేసేందుకు ఏర్పాట్లను చేపట్టాలని, సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జడ్పీ సీఈవో రమాదేవి, సీపీఓ సుబ్బారావు, డీఆర్డీ ఏపీడీ సన్యాసయ్య, నియోజకవర్గం నోడల్ అధికారులు సూర్యనారాయణ, సుధాకర్, ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తా

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమని, పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శాయంపేట మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యనారాయణ రావు పాల్గొని లబ్ధిదారుల నుంచి గ్యారంటీ పథకాల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు హామీ ఇచ్చిన మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని నెరవేర్చేందుకు ముందుకు సాగుతుందన్నారు. ఆరు గ్యారంటీల పథకంలో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీని 10లక్షల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. అదేవిధంగా మిగతా పథకాలను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని ముందుకు తీసుకువచ్చిందన్నారు. ఈ మేరకు అధికారులు ప్రజల వద్దకు వెళ్లి గ్రామ గ్రామాన ఆరు గ్యారంటీల పథకం దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని చెప్పారు. ఈ పథకాలతో పేదలందరికీ తగు న్యాయం జరుగుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో వికలాంగులకు రూ.6000 పింఛన్, మహిళలకు రూ.2500, రైతుబంధు రూ.15000 అందించడం జరుగుతుందన్నారు. వడ్ల కొనుగోళ్లలోనూ అవినీతిని అరికట్టి, రైతుల వద్ద ఎలాంటి దోపిడీ లేకుండా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ధరణిని రద్దుచేసి, భూమాత అందుబాటులోకి తేవడం జరుగుతుందని, అర్హులైన రైతులకు పట్టాలు అందజేసి, రైతుబంధు, రైతు భీమా వర్తించేలా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ దవఖానాల్లో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించి మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన నలుగురికి కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్ సుభాషిని, సర్పంచ్ అబ్బు ప్రకాశ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, చల్ల చక్రపాణి, తడక కుమారస్వామి పాల్గొన్నారు.

# కేయూలో అక్రమాలపై సీబీఐతో విచారణ జరిపించాలి



**వరంగల్ వాయిస్,హనుమకొండ :** కాకతీయ యూనివర్సిటీ అక్రమాలకు అడ్డాగా మారిందని, కేయూలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆర్.కృష్ణయ్య రూ.50,000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ట్రాప్ చేసి పట్టుకున్నారు. కృష్ణయ్య గతంలో ఆర్ట్స్ కాలేజ్ లో పనిచేస్తున్న సందర్భంలో అనేక అక్రమాలకు పాల్పడ్డారని విచారణ కమిటీ వేసి విచారణలో అవినీతి చేశాడని తేలిందన్నారు. అలాంటి వ్యక్తిని ఇప్పటివరకు అంచెలంచలుగా నాలుగు పదవులిచ్చి మరింత అవినీతికి పాల్పడేలా ప్రోత్సహించారని మండిపడ్డారు. ప్రస్తుతం బిల్డింగ్ డివిజన్, పబ్లికేషన్స్ సెల్, హాస్టల్, ఆఫీస్ తో పాటు యూనివర్సిటీ ఆడిట్ ఆఫీస్ కూడా గతంలో అవినీతికి పాల్పడ్డ కృష్ణయ్యనే ఉండడం సిగ్గుచేటన్నారు. గత ప్రభుత్వ అవినీతి మంటలు ఈ ప్రభుత్వంలో కూడా ఆరకపోవడం విద్యార్థుల భవిష్యత్తుకు గొడ్డలి పెట్టన్నారు. దీని వెనుక వందల కోట్ల అవినీతి దాగి ఉందని, దీని వెనుక దాగి ఉన్నపెద్ద తిమింగలాలు బయటకు రావాలంటే వెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై సీబీఐ ఎంక్వయిరీ వేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కసరపోయిన రవితేజ, జిల్లా సమితి సభ్యులు హరీష్, రమేష్, అనిల్, సునీల్ పాల్గొన్నారు.

# మేడారం జాతర పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**వరంగల్ వాయిస్, ములుగు :** మేడారం జాతర పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లలో భాగంగా పస్రా-భూపాలపల్లి, పస్రా - మేడారం ఆర్ అండ్ బీ రోడ్డు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐటీడీఏ పీవో అంకిత్ తో కలిసి మేడారం ఐటీడీఏ గెస్ట్ హౌస్ వెనుకాల ఉన్న పార్కింగ్ స్థలం, చిలకలగుట్ట వద్ద పార్కింగ్ స్థలం పరిశీలించి, వీవీఐపీ, వీఐపీ స్థలాల్లో పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించి పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని ఫిబ్రవరి 1వ వారంలోగా పనులు పూర్తి చేయాలని ఇంజినీర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈ ఈ పీఆర్ అజయ్ కుమార్, ఆర్ అండ్ బీ డీఈ రఘువీర్, ఏపీఓ వసంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను ధైర్యంతో ఎదుర్కోవాలి

## సైకాలజిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్




**వరంగల్ వాయిస్, నకిరేకల్ :** జీవితం జీవించడానికే నని,ఆత్మహత్యలకు పాల్పడవద్దని, కష్టాలు ఎదురై నప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్, సైకాలజిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ పేర్కొన్నారు. నకిరేకల్ రూరల్ పోలీస్ స్టేషన్ (శాలి గౌరారం) ఆవరణలో ఎస్హెచ్ఓ ఎస్.రాఘవరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మహత్యలపై జరిగిన అవగాహన కార్యక్రమంలో డాక్టర్ అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎస్.రాఘవరావు మాట్లాడుతూ ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల, సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలని, తనకు ఎవరూ లేరనే అగాథాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలని, కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్ని దారులు మూసుకుపోయినప్పుడు, ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందని, ఆ ప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తే బయటపడతారని తెలిపారు. ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ గత పది సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటివరకు 28మందిని కాపాడటం అభినందనీయమని తెలిపారు. అనంతరం పాల్గొన్న వారిచే ఎన్ని కష్టాలు వచ్చినా ఎదిరిస్తామని, ఆత్మహత్యలు చేసుకోబోమని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం సబ్ ఇన్ స్పెక్టర్లు సతీష్, ధర్మ,ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ, చిలుకూరి లక్ష్మీ నరసయ్య, దుస్సా సత్యనారాయణ, గంజి మురళి, పోశం సత్తయ్య , కర్నాటి శ్రీరంగం, పెండెం సత్తయ్య, డా. రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

# వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కేఎల్వీ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ కోట యాదగిరి తండ్రి కోట వీరస్వామి 20వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నగరంలోని పట్టణ నిరాశ్రయుల ఆశ్రమం డాన్ బోస్ కు నవజీవన్ వరంగల్ ఆశ్రమంలో ఉంటున్నవృద్ధులకు చలికాలం సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్నటువంటి నిరాశ్రయులకు దుప్పట్లు 50మందికి పంచారు. గత కొన్ని సంవత్సరాల నుంచి డాక్టర్ యాదగిరి సేవా కార్యక్రమాలు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం చేస్తున్నట్లు తెలిపారు.

# దాస్యంతోనే మా ప్రయాణం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీఆర్ఎస్ పార్టీని వీడేది లేదని దాస్యం వినయ్ భాస్కర్ తోనే మా ప్రయాణం అని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. శుక్రవారం దాసరి వాడలో ముఖ్య నాయకులతో 5వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పున్నం చందర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ పండుగ సాగర్, జాగృతి నాయకులు సాయి, బీసీ అధ్యక్షుడు రవి రఘు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కేసీఆర్ సమ్మన్న, ఐదవ డివిజన్ మహిళా అధ్యక్షురాలు లత, దాసరి గూడెం పెద్దమనిషి పెద్ద సమ్మన్న, సీనియర్ నాయకులు బింగి శ్రీనివాస్, బబ్లు, సోమేశ్వర్, విశాల్, మహేష్, నారాయణగిరి రాజు, లింగాల జనార్ధన్, ప్రవళిక, సాయి పాల్గొన్నారు.

# గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**వరంగల్ వాయిస్, హసన్‌పర్తి:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 2024-2025 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతి ప్రవేశానికి నిర్వహించే ప్రవేశ పరీక్షకు ఆన్ లైన్ లో జనవరి 6వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని హసన్ పర్తి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సుధాకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. నాలుగో తరగతి చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి ఈ సంవత్సరం 4వ తరగతి చదువుతున్నట్లుగా ధ్రువీకరణ పత్రాన్ని అనగా బోనోఫైడ్ లేదా స్టడీ సర్టిఫికేట్ అప్‌లోడ్ చేయవలసి ఉంటుంది. పూర్తి వివరాలకు http://tgcet.cgg.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించగలరని పేర్కొన్నారు.

# 'ప్రజాపాలన'కు దరఖాస్తుల వెల్లువ



**వరంగల్ వాయిస్, ఖిలా వరంగల్ :** మండలంలోని తిమ్మాపురం శివారు జక్కలొద్ది 43వ డివిజన్ లో ప్రజాపాలనను స్థానిక కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు దరఖాస్తులు స్వీకరించగా అంబేద్కర్ యువజన అధ్యక్షుడు మైదం కిరణ్ కుమార్, ఎలీషా ఆధ్వర్యంలో ప్రజలకు దరఖాస్తులను పూరించడానికి సాయపడ్డారు. ప్రజాపాలన దరఖాస్తుల ప్రక్రియను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ నాయకులు కొమురయ్య యాదవ్, దోమ సతీష్, మాడుగుల నర్సింగం, జర్నలిస్టు యాడాల దేవేందర్ పరిశీలించి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. స్థానిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చూపుతామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఇన్ చార్జి లక్క జానకీ రామ్, రికార్డు అసిస్టెంట్ రాజారపు భాస్కర్, సింగారపు క్రిష్ణ, లక్క సారయ్య, కొమ్ము సదానందం, ఆర్పీ మన్నె జ్యోతి, కాంగ్రెస్ నాయకులు కుమ్మరి సారయ్య, మైదం శ్రీకాంత్, రామంచ విజేత, మైదం అనిల్, ఎం ప్రశాంత్, మైదం భరత్, వీవో శోభ తదితరులు పాల్గొన్నారు.






# సంక్రాంతి బరిలో హనుమాన్

## థియేటర్లు ఇవ్వకుండా తొక్కేస్తున్నారన్న నిర్మాత

ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తేజ సజ్జా ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం 'హనుమాన్ '. ఎలాంటి అంచనాలు లేకుండా తెరకెక్కిన ఈ చిత్రం ఒక టీజర్, ట్రైలర్‌తో అందరి దృష్టినీ తమ వైపు తిప్పుకొంది. సంక్రాంతి బరిలో పెద్ద సినిమాలతో పోటీ పడుతోంది. అయితే మూడు పెద్ద సినిమా మధ్య నలిగిపోయే పరిస్థితి ఉంది. ఆశించిన సంఖ్యలో థియేటర్లు దక్కే అవకాశం కనిపించడం లేదు. ఈ నెల 12న విడుదల అవుతున్న 'గుంటూరు కారం' దాదాపు 90 శాతం థియేటర్లను ఆక్యుపై చేసింది. కొన్ని ఏరియాల్లో 'హనుమాన్'కి కనీసం ఒకట్రెండు థియేటర్లు కూడా దొరక్కపోవడం చూస్తుంటే ఈ సినిమాని టార్గెట్ చేశారని నెటిజన్లు భావిస్తున్నారు. వీఎఫ్ఎక్స్ పనులు తదితర కారణాల వల్ల గత ఏడాది రెండుమూడు సార్లు వాయిదా పడిన ఈ చిత్రం సంక్రాంతికి విడుదల కానుంది. కంటెంట్ మీదున్న నమ్మకం బాలీవుడ్‌లో మార్కెట్, అక్కడ దక్కిన థియేటర్లను దృష్టిలో పెట్టుకుని సంక్రాంతి బరి నుంచి వెనకడుగు వేయడం లేదు చిత్ర దర్శకనిర్మాతలు. అయితే ఇప్పటి దాకా తమకు జరుగుతున్న అన్యాయంపై మౌనంగా ఉన్న టీమ్ ఇప్పుడిప్పుడే నోరు విప్పుతోంది. తాజాగా నిర్మాత నిరంజన్ రెడ్డి ఓ ఇంటర్వ్యూలో .. తమ సినిమాని కావాలని తొక్కేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో 75 సింగిల్ స్క్రీన్లు ఉంటే కనీసం 10 కూడా హనుమాన చిత్రానికి కేటాయించలేదని నిరంజన్ అన్నారు. 'ఉన్న థియేటర్లన్నీ ఒక సినిమా కోసం వార్ వన్ సైడ్ చేయడం అన్యాయమే. 'గుంటూరు కారం' చిత్రాన్ని నైజాంలో దిల్‌రాజు పంపిణీ చేస్తున్నారు. అన్ని థియేటర్లలోనూ తన సినిమానే పడాలన్నది పంపిణీదారుడిగా ఆయన ఆలోచన. మా చిత్రానికి కూడా కొన్ని థియేటర్లు సర్దితే బాగుండేది. రెండు మూడు రోజుల్లో ఈ పరిస్థితి సర్దుబాటు అవుతుందన్న ఆశ ఉంది. అంతగా కాకపోతే సినిమా విడుదలయ్యాక థియేటర్లు వాటంతటఅవే పెరుగుతాయన్న నమ్మకం ఉందని అన్నారు. 'హనుమాన్ ' సంక్రాంతికి వచ్చి వెళ్లిపోయే సినిమా కాదని, కనీసం నాలుగైదు వారాలు బాక్సాఫీసు దగ్గర సినిమా ఉంటుందని, అందుకే సంక్రాంతికి పెద్దగా వసూళ్లు రాకపోయినా, ఇబ్బంది లేదని చెబుతున్నారు.

# మరో వివాదంలో గుంటూరు కారం

## యద్దనపూడి కీర్తికిరీటాలకు కాపీ అంటూ ప్రచారం



దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్ లో వస్తున్న సినిమా 'గుంటూరు కారం' వివాదంలో పడింది. నిన్న ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకొని యూ/ఏ సర్టిఫికెట్ కూడా తెచ్చుకుంది. అయితే ఆ తరువాత బయటకి కథ లీక్ అయినట్టుగా కనపడుతోంది. అందుకే ఈ సినిమా యద్దనపూడి సులోచనారాణి నవల 'కీర్తి కిరీటాలు' ఆధారంగా నిర్మించిందని ఒక వార్త వైరల్ అవుతోంది. ఇంతకీ ఈ సినిమా ఆ నవల ఆధారంగా తీసింది అయితే, మరి త్రివిక్రమ్ శ్రీనివాస్ ఆ నవలా రచయిత అయిన యద్దనపూడికి క్రెడిట్ ఇస్తారా అని కూడా వార్త నడుస్తోంది. ఎందుకో ఈ 'గుంటూరు కారం' మొదటినుండీ వివాదాల్లోనే వుంది. సినిమా అనుకున్న విధంగా మొదలవకపోవటం, మధ్యలో షూటింగ్ డిలే అవటం, ఆ తరువాత పాటల వివాదం, ఇప్పుడు మళ్ళీ 'కీర్తి కిరీటాలు' నవల ఆధారంగా తీశారన్న ఈ వివాదం. ఇంతకు ముందు త్రివిక్రమ్ శ్రీనివాస్ 'అ.. ఆ... ' అన్న సినిమా కూడా తీశారు. అదే నవలని కొన్ని దశాబ్దాల కిందట విజయనిర్మల దర్శకత్వంలో, కృష్ణ, విజయనిర్మల జంటగా 'మీనా' పేరుతో సినిమాగా కూడా వచ్చింది. అందరూ విమర్శించాక విడుదలైన కొన్ని రోజుల తరువాత ఆమె పేరు పెట్టి ఆమెకి క్రెడిట్ ఇచ్చారు. మరి ఇప్పుడు 'గుంటూరు కారం' నిజంగానే యద్దనపూడి 'కీర్తి కిరీటాలు' నవల ఆధారంగా తీసిన సినిమా అయితే ఆమెకి క్రెడిట్ ఇస్తారా? ఆ నవల, 'గుంటూరు కారం' కథ ఒకటేనా కాదా అన్నది సినిమా విడుదలైన తరువాత కానీ తెలియదు. కానీ ఒక్కటి మాత్రం ఇక్కడ చెప్పుకోవాలి. త్రివిక్రమ్ నిజంగానే 'కీర్తి కిరీటాలు' నవల 'గుంటూరు కారం' సినిమాగా మలిస్తే మాత్రం, మహేష్ బాబుకి పెద్ద విజయం వచ్చినట్టే. ఎందుకంటే ఆ నవల చాలా బాగుంటుంది, అవార్డు కూడా వచ్చింది ఆ నవలకి, అందులో తల్లి సెంటిమెంట్ తో పాటు చాలా భావోద్వేగాలు ఉంటాయి. అప్పట్లో పెద్ద సంచలనం సృష్టించిన నవల అది. ఇంకో ఆసక్తికరం అంశం ఏంటంటే నవల రచయిత యద్దనపూడి సులోచనారాణి ఇప్పుడు లేరు, ఆమె ఐదు సంవత్సరాల క్రితమే కన్నుమూశారు.





# ఆవిషయంలో కాంప్రమైజ్ కాలేదు

స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'సత్యభామ'. ఇందులో కాజల్ అగర్వాల్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనుంది. ఈ సినిమాని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. 'మేజర్' చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్కా సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్‌ప్లే అందించారు. సుమన్ చిక్కాల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి తాజాగా మేకర్స్ అప్డేట్ ఇచ్చారు. నవంబర్, డిసెంబర్‌లో శరవేగంగా షూటింగ్ జరుపుకుందీ సినిమా. ఈ సినిమాకు సంబంధించిన భారీ షెడ్యూల్‌ను కంప్లీట్ చేసినట్లుగా మేకర్స్ తెలిపారు. 35 రోజుల పాటు సాగిన ఈ షెడ్యూల్‌తో సినిమా చిత్రీకరణ 90శాతం పూర్తయ్యింది. ఈ షెడ్యూల్‌లో హ్యూజ్ యాక్షన్ సీన్స్‌ను కాజల్ అగర్వాల్‌పైట్ మాస్టర్ సుబ్బు చిత్రీకరించినట్లుగా మేకర్స్ ప్రకటించారు. కాజల్ గతంలో ఎప్పుడూ కనిపించని యాక్షన్ మోడ్‌లో ఈ 'సత్యభామ'లో కనిపించబోతోంది. కాజల్ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఎంతో శ్రమించి ఈ యాక్షన్ సీక్వెన్సులు కంప్లీట్ చేసిందని.. సినిమాలో ఈ పోరాట ఘట్టాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని టీమ్ నమ్ముతోంది. ఇక ఈ సినిమా బ్యాలెన్స్ షూటింగ్ కంప్లీట్ చేసి త్వరలోనే ప్రమోషన్స్‌ను, అలాగే విడుదల తేదీని ప్రకటిస్తామని నిర్మాతలు తెలిపారు.

# తెరపైకి 'షాన్'

**హీరో బూస కుమార్ యాదవ్ గురిజాల వాసి**

**గ్రామస్థులకు, స్నేహితులు, బంధువులు తిలకించాలంటూ పిలుపు**

**వరంగల్ వాయిస్, నర్సంపేట :** నర్సంపేట మండలం గురిజాల గ్రామం జీజీఆర్ పల్లికి చెందిన యువకుడు బూస కుమార్ యాదవ్ తొలిసారి కేవై ఫిలిమ్స్ బ్యానర్ పై హీరోగా నటించి, దర్శకత్వం వహించిన 'షాన్' తెలుగు సినిమా శుక్రవారం విడుదలకానుంది. ఈ సినిమా తెలంగాణతో పాటు, ఆంధ్రప్రదేశ్ లో కూడా విడుదల చేస్తున్నారు. నర్సంపేటలోని జయశ్రీ టాకీస్ లో కథానాయకుడు బూస కుమార్ యాదవ్ చేతుల మీదుగా విడుదల చేయడంతోపాటు ప్రేక్షకులతో కలిసి షాన్ సినిమాను వీక్షించనున్నారు. మారుమూల గ్రామంలో జన్మించిన యువ కథానాయకుడు కుమార్ యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రేపు విడుదలవుతున్న 'షాన్' తెలుగు సినిమాను అందరూ ఆదరించి, నిండు మనస్సుతో ఆశీర్వదించి సినిమాకు ఘన విజయం సాధించి పెట్టాలని కోరారు. మనం ఇంతవరకు మనకు సంబంధం లేని వారి సినిమాలను ఎంతో ఆదరించాం. ఇప్పుడు మీ బిడ్డగా.. నర్సంపేట నియోజకవర్గ ప్రాంత వాసిగా.. స్నేహితుడిగా.. మీ శ్రేయోభిలాషిగా.. మీ క్లాస్ మేట్ గా...మీ బంధువుగా...మీలో ఒక్కడిగా 'షాన్' సినిమా ద్వారా రేపు మీ ముందుకొస్తున్నాను. నేను తొలిసారి నిర్మాతగా, దర్శకుడిగా, హీరోగా నటించిన ఈ సినిమాకు అఖండ విజయం సాధించి పెట్టి ఆశీర్వదిస్తారని మనసారా మిమ్మల్ని కోరుకుంటున్నానన్నారు.







# ప్రజల వద్దకే పాలన - అదే కాంగ్రెస్ లక్ష్యం

**అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**ప్రజా పాలనకు విశేష స్పందన**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. శుక్రవారం జీడబ్ల్యు ఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 12 వ డివిజన్ దేశాయిపేటలోని షాది ఖానా, 19వ డివిజన్ వీవర్స్ సెక్షన్ కాలనీ, కాశీబుగ్గ, 36వ డివిజన్ చింతల్ లోని జమాతే ఇస్లామీ హింద్ భవనం, 34 వ డివిజన్ లోని భూపేష్ నగర్, శివనగర్ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ప్రజా పాలన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను మంత్రి సురేఖ సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది స్వీకరిస్తున్న దరఖాస్తుల తీరును పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఇప్పటివరకు వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 90శాతం దరఖాస్తు స్వీకరించామన్నారు. క్రమ పద్ధతిలో ప్రజలకు ప్రజాపాలన దరఖాస్తులు అందుతున్నాయని, ప్రభుత్వ అధికారులు తోడ్డాటు అభినందనీయమన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు పాలకుల లాగా కాకుండా సేవకులు వలే పని చేస్తున్నారన్నారు. నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. నిరుపేదలకు మధ్యతరగతి వారికి కావలసిన కనీస అవసరాలు తీర్చాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రగతి భవన్ లో ప్రజల నుంచి వివిధ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారని, ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వమే ప్రజల దగ్గరకు వెళ్లి వారి సమస్యలు



తెలుసుకొని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రజాపాలన కార్యక్రమం మన జిల్లాలో పగడ్బందీగా కొనసాగుతుందన్నారు. జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమంపై ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో నియోజక వర్గ ప్రత్యేక అధికారి కృష్ణా రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమమే ప్రథమ లక్ష్యం

**- పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

వరంగల్ వాయిస్, కరీమాబాద్ : ప్రజలకు కావల్సిన మౌలిక సదుపాయాల కల్పనతోపాటు వారి సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ప్రజా పాలనాలో భాగంగా శివనగర్ భూపేశనగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన కార్యక్రమాన్ని శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలకు కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత శామంతుల శ్రీనివాస్, మహిళా డివిజన్ అధ్యక్షురాలు విజయరాంచందర్, లావణ్య, అరుణ, భవాని, మహిళా నేతలు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన అసిస్టెంట్ రిజిస్ట్రార్

**రూ.50 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన కిష్టయ్య**

**కేయూలో కలకలం**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాకతీయ యూనివర్సిటీలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా విధులు నిర్వహిస్తున్న కిష్టయ్య ఏసీబీ అధికారులు శుక్రవారం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అవినీతి నిరోధక శాఖాధికారులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు కేయూ హాస్టల్స్ కి నిత్యం పాలు సరఫరా చేసే రాజేందర్ ఇచ్చిన సమాచారంతో కిష్టయ్యను అదుపులోకి తీసుకున్నారు. ఒక హాస్టల్ లో పాలు అమ్మే వ్యాపారి నుంచి పెద్ద మొత్తంలో లంచం తీసుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. గతంలో కూడా పాల వ్యాపారి నుంచి యూపీఐ ద్వారా రూ. 50 వేల లావాదేవీలు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే మామూళ్ల వసూలు కోసమే ఆర్ట్స్ కాలేజీ నుంచి ఆయనను కేయూ వీసీ రమేష్ క్యాంపస్ కు బదిలీ చేయించుకోవడంతోపాటు యూనివర్సిటీలో కీలకమైన నాలుగు కార్యాలయాలకు కిష్టయ్యను ఒక్కడినే అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా నియమించినట్లు ప్రచారం సాగుతోంది. అదే విధంగా న్యాక్ సందర్భంగా రూ.10 కోట్లతో వర్సిటీలో రోడ్లు, హాస్టళ్లు, ఇతర బిల్డింగ్ పనుల్లోనూ పెద్ద మొత్తంలోనే కాజేసినట్లు తెలుస్తోంది. వీటిలో కమీషన్ల కొరకే బిల్డింగ్ డివిజన్, పబ్లికేషన్స్ సెల్, హాస్టల్ ఆఫీస్ లతో పాటు యూనివర్సిటీ ఆడిట్ ఆఫీస్ కు కూడా కిష్టయ్యనే అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా వ్యవహరించారు. అయితే విద్యార్థుల ట్యూషన్ ఫీజులతోపాటు ఇతర రుసుముల స్వీకరణలో జరిగిన రూ. 3 కోట్ల కుంభకోణంపై ఏ ఆర్ కిష్టయ్యతో పాటు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ బన్న అయిలయ్యపై విచారణ జరుగుతుండగానే క్యాంపస్ కు బదిలీ కావడం వెనుక పెద్ద కుట్రే జరిగి ఉంటుందని భావిస్తున్నారు. దీని వెనుక వీసీ లాంటి పెద్ద తిమింగలాలు ఉన్నాయనే కోణంలోనూ ఏసీబీ విచారణ జరుపుతున్నట్లు సమాచారం. కేయూకి సంబంధించిన అన్ని బిల్లుల తయారీ తానే చూస్తూ ఆ బిల్లులు పాస్ చేసేది కూడా తనే కావడంతో అధిక మొత్తంలోనే కాజేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై పూర్తి విచారణ జరిపిస్తే పెద్ద తలలు బయటకు వస్తాయంటున్నారు.

## కేయూను కొల్లగొడుతున్నారు..

**పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో వీసీ రమేశ్ దిష్టి బొమ్మ దహనం**



**వరంగల్ వాయిస్, కేయూ :** పీడీఎస్ యూ కాకతీయ యూనివర్సిటీ కార్యవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం యూనివర్సిటీ మొదటి గేట్ ఎదుట వీసీ తాటికొండ రమేశ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్ యూ వరంగల్ నగర అధ్యక్షుడు రాచకొండ రంజిత్, యూనివర్సిటీ నాయకులు మర్రి మహేష్ మాట్లాడుతూ కేయూ అసిస్టెంట్ రిజిస్టర్ ఎస్.కిష్టయ్యను ఏసీబీ అధికారులు పట్టుకోవడం అక్కడ జరుగుతున్న అవినీతికి అద్దం పడుతుందన్నారు. కేవలం ఒక హాస్టల్ పాల బిల్లుకే రూ.50 వేలు లంచం తీసుకున్నారంటే కాకతీయ యూనివర్సిటీలో ఏ స్థాయిలో అవినీతి జరుగుతుందో ఆలోచించాలన్నారు. యూనివర్సిటీ న్యాక్ పేరుతో రూ.10 కోట్లు ఖర్చు చేయడంపై కూడా వీసీ అండ్ కో అవినీతి దాగి ఉందన్నారు. ఈ మేరకు వీసీ రమేష్ ను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే యూనివర్సిటీలోని ఎగ్జామినేషన్ బ్రాంచ్, హాస్టల్స్ లో జరిగిన అవినీతి పైన కూడా విచారణ జరపాలని పీడీఎస్ యూ విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో నాయకులు వంశీ, శ్రీకాంత్, వీరన్న, మధు, డింపుల్, ముషారఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి

**అకుట్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, ఇస్తారి**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాకతీయ యూనివర్సిటీలోని కీలక సెక్షన్ లలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి ఎస్.కిష్టయ్య ఏసీబీకి లంచం తీసుకుంటూ పట్టుబడడం ఇక్కడ జరుగుతున్న అవినీతి అక్రమాలకు నిదర్శనంగా నిలుస్తోందని, ఇలాంటి అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యూనివర్సిటీ టీచర్స్ (అకూట్) డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా అకూట్ అధ్యక్ష కార్యదర్శులు ప్రొఫెసర్ టి.శ్రీనివాస్, డాక్టర్ మామిడాల ఇస్తారి మాట్లాడుతూ, యూనివర్సిటీలో నాలుగు ముఖ్యమైన విభాగాలకు ఒక్కరినే ఆసిస్టంట్ రిజిస్ట్రార్ గా నియమించడంలో వీసీ, రిజిస్ట్రార్‌ల ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పరిపాలన పరంగా వీసీ, రిజిస్ట్రార్ లు విఫలం అయ్యారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా టీచింగ్, నాన్-టీచింగ్ ల బదిలీలు, డిపార్ట్ మెంటల్ కమిటీలు, సెలెక్షన కమిటీలు లేకుండానే వివిధ నియామకాలు జరుపుతూ అనేక అక్రమాలకు కేయూ అధికారులు పాల్పడుతున్నారని, ప్రజా ధనాన్ని వృథా చేస్తూ పాలన కొనసాగిస్తున్నారని ఇటువంటి వారిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ వెనుక ఉన్న అధికారుల పాత్రపై కూడా ఏసీబీ విచారణ చేపట్టాలన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com